పగిలిపోయిన పైపులైన్‌కు మరమ్మతులు

పగిలిపోయిన మిషన్ భగీరథ పైపులైన్‌కు మరమ్మతులు చేస్తున్న అధికారులు

పెంబి, మార్చి 17: నిర్మల్ జిల్లా పెంబి మండలం యాపల్ గూడ గ్రామంలోని దొత్తివాగులో మిషన్ భగీరథ పైపులైన్ పగిలి పోయి నాలుగు రోజుల నుంచి తాగునీరు సరఫరా కాలేదు. దీంతో గ్రామస్తులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతు న్నారు. సోమవారం నమస్తే తెలంగాణలో ప్రచురితమైన 'ప గిలిపోయిన పైపులైన్' శీర్షికకు మిషన్ భగీరథ అధికారులు స్పందించి దోత్తివాగులో పగిలిపోయిన పైపులైన్‌కు మరమ్మ తులు చేపట్టి గ్రామానికి తాగునీరు సరఫరా చేశారు. గ్రామ స్తులు సంతోషం వ్యక్తం చేశారు.

అక్రమ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు

నిర్మల్ అర్బన్, మార్చి 17: యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్‌లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని నిర్మల్ ఎస్పీ జానకీషర్మిల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లకు అలవాటు పడి సైబర్ మోసగాళ్ల ఉచ్చులో పడి డబ్బులు కోల్పోయి అప్పుల పాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని వీటిని ఆడినా ప్రోత్సహించిన వ్యక్తులపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా ప్రజలు యువత అప్రమత్తంగా ఉండి మీ చుట్టు పక్కల ఇటువంటి కార్యకలాపాలే జరిగినట్లు గుర్తిస్తే వెంటనే 100 సమాచారం అందించాలన్నారు.

వ్యక్తిపై దాడి చేసిన పలువురికి జైలు

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 17 : ఓ వ్యక్తిపై కర్రలతో దాడి చేసిన పలువురికి జైలు శిక్ష, జరిమానా విధిస్తూ నిర్మల్ న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. కోర్టుల సమన్వయ అధికారి దల్లుసింగ్ తెలిపిన వివరాల మేరకు నిర్మల్‌లోని వెంకటా పూర్ కాలనీకి చెందిన లింగన్న తన భార్యతో గొడవలు జరిగి వేరుగా ఉంటున్నాడు. ఆరేళ్ల క్రితం జిల్లా కేంద్రానికి చెందిన రజితతో పరిచయం ఏర్పడి సోఫినగర్‌లో ఇంటిని అద్దెకు తీసుకుని సహజీవనం చేస్తున్నాడు. 9 అక్టోబర్ 2019న లింగన్న భార్య లావణ్య ఐదుగురు బంధువులతో కలిసి అక్ర మంగా ఇంటిలోకి ప్రవేశించి వారిపై కర్రలతో దాడికి పాల్ప డడంతో గాయాలయ్యాయి. ఈ విషయంపై రజిత నిర్మల్ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు ఛార్జిషీట్ దాఖలు చేసి కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ మేరకు సోమవారం నిర్మల్ న్యాయస్థానం లావణ్యతోపాటు వారి బంధువులైన ఐదుగురికి ఆరు నెలల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.1000 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది.

జూనియర్ అసిస్టెంట్‌పై దాడి

తానూర్, మార్చి 17 : తానూర్‌లో తహసీల్ కార్యాల యంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న అబ్దుల్ వకీల్‌పై సోమవారం ఆరుగురు యువకులు దాడి చేసి గాయపర్చినట్లు ఏఎస్పీ అవినాశ్‌కుమార్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. భైంసా ఆర్డీవో కార్యా లయం నుంచి రికార్డులను ఎర్రబట్టలో కట్టుకుని స్కూటీపై తానూర్‌కు వస్తుండగా మండలంలోని బోరిగాం గ్రామ సమీపంలో తెల్లకల్లు బట్టి వద్ద యువకులు జూనియర్ అసి స్టెంట్ స్కూటీని ఆపి కర్రలతో, హెల్మెట్‌తో, రాళ్లతో దాడి చేశారు. దాడిలో తీవ్ర గాయాలైన అబ్దుల్ వకీల్‌ను ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ దాడిలో ఐదుగురు, నుంచి ఆరుగురు ఉన్నట్లు గుర్తించామని ఏఎస్పీ వెల్లడించారు. ఎఫ్ ఐఆర్ నమోదు చేశామని నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక పోలీస్ టీంను పంపించామని పేర్కొన్నారు. అరెస్ట్ చేసిన తర్వాత పేర్లను వెల్లడిస్తామని తెలిపారు.

విద్యుదాఘాతంతో రైతు మృతి

కుభీర్, మార్చి 17 : నిర్మల్ జిల్లా కుభీర్ మండలం సిరి పెల్లి (హెచ్) గ్రామానికి చెందిన రైతు పబ్బు గణేశ్ (48) సోమవారం ఉదయం తన సొంత చేనులోకి మక్క పంటకు నీళ్లు పెట్టడానికి వెళ్లాడు. మధ్యాహ్నం 1 గంటల వరకు ఇంటికి తిరిగి రాకపోయే సరికి ఆయన కుమారుడు సంజీవ్ చేనుకు వెళ్లి చూడగా బోరు మోటారు వద్ద విగత జీవిగా పడి ఉన్నాడు. కుటుంబీకులకు సమాచారం ఇవ్వగా వారు వచ్చి చూసే సరికి కరెంట్ షాక్‌కు గురై మృతి చెందినట్లు గుర్తించారు. సమాచారం అందుకున్న కుభీర్ పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పంచనామ అనంతరం మృతదేహాన్ని భైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఆయన కుమా రుడు సంజీవ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవీందర్ తెలిపారు.

ఆత్మహత్యకు పాల్పడిన మహిళ ను రక్షించిన స్థానికులు

బాసర, మార్చి 17 : బాసర గోదావరిలో దూకి ఆత్మ హత్యకు పాల్పడిన మహిళను స్థానికులు సురక్షితంగా రక్షిం చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... నిజామా బాద్ జిల్లాలోని నవిపేట్ మండలం అభంగపట్నం గ్రామా నికి చెందిన సత్తెపల్లి లక్ష్మి సోమవారం బాసరకు వచ్చి గోదా వరిలో దూకింది. దీంతో అక్కడే ఉన్న స్థానికులు చెన్నా గౌడ్, సాజిత్, ముజ్జులు గమనించి ఆ మహిళను గోదావరి నదిలో నుంచి బయటకు తీసి ప్రాణాలతో కాపాడారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించగా, పోలీ సులు అక్కడికి చేసుకొని వివరాలు సేకరించి సదరు మహిళ కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు.

ఉరి వేసుకుని ఒకరి ఆత్మహత్య

భైంసాటౌన్,మార్చి 17 : భైంసా మండలం దేగాం గ్రామానికి చెందిన జెజ్జరి సాయినాథ్(50) కొన్నాళ్లుగా కడుపు నొప్పి,పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతు న్నాడు. ఎంతకునయం కాకపోవడంతో మనస్తాపానికి గురై ఆదివారం రాత్రి కుటుంబ సభ్యులందరూ భోజనం చేసి పడుకున్న తర్వాత గ్రామంలోని పద్మశాలీ సంఘ భవనం స్లాబ్‌కి నైలాన్ తాడుతో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకు న్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నైలు తెలిపారు.

సికిల్ సెల్ ఎనిమియను అంతం చేయాలనే లక్ష్యం

ఎదులాపురం, మార్చి 17 : రాష్ట్రంలో 2047 వరకు సికిల్ సెల్ ఎనిమియను అంతం చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని బ్లడ్ సెల్ రాష్ట్ర ప్రోగ్రాం అధికారి డాక్టర్ హీన దీక్షిత్ అన్నారు. సోమవారం డీఎంహెచ్‌వో కార్యాలయ సమావేశ మందిరంలో సికిల్ సెల్ పై జిల్లా స్థాయి టీఓటీ శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు కార్యక్ర మంలో ఎన్సీడీ ప్రొగ్రాం అధికారి డాక్టర్ శ్రీధర్, ఏటీడీఓ అనిల్, మెడికల్ ఆఫీసర్లు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

శివాజీ మహారాజ్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

● మాజీమంత్రి జోగు రామన్న ● పోనాలలో శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ



బేల: ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి జోగు రామన్న, నాయకులు

బేల, మార్చి 17: ఛత్రపతి శివాజీ మహారాజ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని మాజీ మంత్రి జోగు రామన్న అన్నారు. సోమవారం ఆదిలాబాద్ జిల్లా బేల మండలంలోని పొనాల గ్రామంలో శివాజీ యూత్ కమిటీ, గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్ర హాన్ని మాజీమంత్రి జోగు రామన్న, జిల్లా గ్రంథా లయ సంస్థ మాజీ చైర్మన్ రావుత్ మనోహర్, బీఆ ర్ఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి జోగు రామన్న మాట్లా డుతూ శివాజీ మహారాజ్ పాలనలో సమాజ హితం కోసం పని చేశారని గుర్తు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మహనీయుల విగ్రహాలను ఆవిష్కరిం చామని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదని, కనీసం గ్రామాల వైపు చూడడం లేదని అన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కుంట రఘుకుల్ రెడ్డి, నాయకులు ప్రమోద్ రెడ్డి, సతీష్ పవార్, దేవన్న, తేజ్‌రావ్, జక్కుల మధుకర్, ఖోడ్ వీపిన్, విఠల్ రావుత్, వరడే విఠల్, ఆయా గ్రామాల మాజీ సర్పం చ్‌లు, ఎంపీటీసీలు, మహిళలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

తలమడుగు, మార్చి 17: ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలంలోని ఖోడద్, ఉండం గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ నిధులు రూ.10 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణానికి బీఆర్ఎస్ నాయకులు సోమవారం భూమి పూజ చేశారు. బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ కృషితో ఈ నిధులు మంజూరు అయ్యాయని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ తోట వెంకటేశ్, మాజీ సర్పంచ్ ఆనంద్, నాయకులు లస్మారెడ్డి, ముడుపు కేదారేశ్వర్ రెడ్డి, కాటిపెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఝరి పీఏసీఎస్ చైర్మన్ వెల్మ శ్రీనివాస్ రెడ్డి, కంది నర్సింహులు, మొట్టె కిరణ్, అభిరాం రెడ్డి, రమాకాంత్, రవికాంత్, సుదర్శన్ రెడ్డి, గంగాధర్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీలను నిర్వీర్యం చేసేలా కేంద్రం కుట్రలు

నిర్మల్ చైన్‌గేట్: ఆర్డీవో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు

ఎదులాపురం, మార్చి 17 : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అంగన్‌వాడీలను నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం తీసుకువ చ్చిన పీఎం శ్రీ పథకాన్ని ఉపసంహరించుకో వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్ డిమాండ్ చేశారు. సమస్యల సాధనకు తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో 48 గంటల మహాధర్నా, వంటా వార్పును ఆదిలాబాద్ కలెక్టరేట్ ఎదుట నిర్వ హించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుస రిస్తున్న విధానాలను ఎండగట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యల పరిష్కరం అనేక హామీలతో జీవోను కూడా ఇచ్చిందన్నారు. ఈక్రమంలో ఎన్ని కల కోడ్ రావడంతో దానిని నిలిపివేశారన్నారు. కొత్తగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 15 నెలల నుంచి వాటి గురించి ఉసే తీయడం లేద న్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా బలవంతంగా రిటైర్మెంట్ ఇచ్చారన్నారు. కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలన్నారు. ఈ బడ్జెట్ సమావేశాల్లోనే అంగన్‌వాడీల వేతనాలు పెంచుతూ నిధులు కేటాయిం చాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర అధ్యక్షు రాలు సునీత, ప్రధాన కార్యదర్శి జయలక్ష్మి, కోశాధికారి మంగ, జిల్లా అధ్యక్షురాలు వెంకటమ్మ, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యద ర్శులు బొజ్జ ఆశన్న, అన్నమొల్ల కిరణ్, లింగాల చిన్నన్న, అగ్గిమల్ల స్వామి పాల్గొన్నారు.

బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలు మానుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, మార్చి 17 : కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాల ద్వారా ఐసీడీఎస్‌ను నిర్వీర్యం చేయాలని చూస్తుందని ఇందులో భాగంగానే నూతన జాతీయ విద్యా విధానాన్ని తీసుకువచ్చిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు గంగమణి, సీఐ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేశ్ అన్నారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట 48 గంటల ధర్నా, వంటావార్పు కార్యక్రమంలో భాగంగా సోమవారం నిర్మల్ జిల్లాలోని అంగన్‌వాడీ టీచర్లు ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు. ఆశకార్య కర్తల యూనియన్ అంగన్‌వాడీ ధర్నాకు మద్దతు తెలిపారు. కార్యక్ర మంలో చంద్రకళ, భాగ్య, రామలక్ష్మి, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లలిత, జిల్లా కోశాధికారి శైలజ, జిల్లా ఉపాధ్యక్షు రాలు గంగమణి, రజియా, విజయ, ప్రసాద, భాగ్య, వనజ, జిల్లా సహాయ కార్యదర్శి భాగ్య, రేష్మ, విజయ, వందన, దేవిక, లావణ్య, రమ్య పాల్గొన్నారు.

ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించాలి

నిర్మల్ చైన్‌గేట్, మార్చి,17: ప్రజల సమస్యలు సత్వరమే పరిష్కరించాలని నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారు లను ఆదేశించారు. సోమవారం నిర్మల్ కలెక్టరేట్‌లో నిర్వ హించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజల కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు అర్జీలు సమర్పించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల ప్రగతిపై సమీక్షించారు. కార్య క్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిశోర్‌కుమార్, ఆర్డీవో రత్నకళ్యాణి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో 82 దరఖాస్తులు

ఆదిలాబాద్, మార్చి 17(నమస్తే తెలంగాణ): ఆదిలాబాద్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావా ణికి జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు వచ్చి వినతిపత్రాలు అందజేశారు. కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలా దేవి దరఖాస్తులు స్వీకరించారు. వివిధ సమస్యలపై 82 దర ఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. విద్య, వైద్యం, తాగునీటి సమస్యలు, ఆసరా పింఛన్లు, సాగునీటి సమస్యలు, ఆసరా పింఛన్లకు సంబంధించిన దరఖాస్తులు వచ్చినట్లు అధి కారులు తెలిపారు.

అర్జీల పరిష్కారానికి కృషి

ఉట్నూర్, మార్చి 17: గిరిజనులు పెట్టుకున్న అర్జీలు ఎప్పు టికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయ ఏవో దామోదర స్వామి అన్నారు. సోమ వారం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్‌లోని ఐటీడీఏ సమావేశ మందిరంలో గిరిజన దర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనులు తమకు పింఛన్లు, రెండు గదుల ఇండ్లు కావాలని, రెవెన్యూ, ఆర్‌వోఎఫ్ఆర్ భూముల సమస్యలు పరిష్కరించాలని, స్వయం ఉపాధి పథకాలు, వ్యవ సాయ పనిముట్లు, లోన్స్ కావాలని అర్జీలు పెట్టుకున్నారు. వాటిని పరిశీలించి ఆయా శాఖలకు బదిలీ చేశారు. కార్యక్ర మంలో ఏపీవో పీవీటీజీ మెస్రం మనోహర్, ఈఈ తానాజీ, మేనేజర్ శ్యామల, డీపీవో ప్రవీణ్, జేడీఎం నాగభూషణం, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిపై కేసు

ఖానాపూర్ టౌన్, మార్చి 17 : నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల అండ్ జూనియర్ కళాశాలలో జూనియర్ విద్యార్థిపై దాడి చేసిన విద్యార్థిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ రాహుల్ గైక్వాడ్ వివరాల ప్రకారం.. స్థానిక గురుకుల పాఠశాలలో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదు వుతున్న విద్యార్థులు వాలీబాల్ ఆడుతుం డగా గొడవ పడ్డారు. దీనిని దృష్టిలో ఉంచు కుని ఆదివారం ఉదయం సీనియర్ విద్యార్థి అంజని తనయ్ తన స్నేహితులతో కలిసి జూనియర్ విద్యార్థి తరుణ్‌తో గొడవపడి కొట్టారు. దీంతో తరుణ్‌కు కన్ను భాగంలో గాయమై రక్తస్రావం కావడంతో సిబ్బంది దవాఖానకు తరలించి చికిత్స అందించారు. బాధితుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీ సులు తెలిపారు..

నిలిచిన శనగ కొనుగోళ్లు

● పోలీసులు, రైతుల మధ్య తీవ్ర ఉద్రిక్తత
● పాత హమాలీలకే కొనుగోలును అందిస్తామన్న రైతులు

జైనథ్ మార్కెట్ యార్డులో రైతులను సముదాయిస్తున్న ఎస్ఐ పురుషోత్తం

జైనథ్, మార్చి 17 : ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవ రణలో నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా జరుగు తున్న శనగ కొనుగోళ్లు పాత కూలీలు, కొత్త కూలీల కారణంగా సోమవారం నిలిచిపో యాయి. మార్కెట్ కార్యదర్శి దేవన్న, ఇటీ వల నిర్వహించిన మార్కెట్ కమిటీ సమావే శంలో కొత్త కూలీలు మార్కెట్ మర్చంట్‌కు విక్రయించాల్సిందిగా తీర్మానం చేశారు. దీంతో శనగ పంటను తీసుకొచ్చిన జైనథ్, బేల మండలాల రైతులు తాము పాత హమా లీలు ఉంటేనే విక్రయించామని రైతులు పట్టు బట్టారు. దీంతో శనగ కొనుగోలు ఎక్కడిక క్కడే నిలిచిపోయాయి. దీంతో సంబంధిత మార్కెట్ చైర్మన్‌కు పాత హమాలీ కాంట్రాక్టర్ నుంచి రూ.1.50 లక్షల డిమాండ్ చేయగా ఆయనకు ఫోన్ పే ద్వారా డబ్బులు ముట్టిన ట్లు హమాలీల కాంట్రాక్టర్ మనోజ్ తెలిపారు. దీంతో శనగ రైతులు జైనథ్ మార్కెట్ యార్డు లో ఆందోళనకు దిగగా జైనథ్ మండల ఎస్సై వి.పురుషోత్తం రంగ ప్రవేశం చేసి రైతులను సముదాయించారు. అనంతరం పాత హమా లీల ద్వారా శనగ కొనుగోలు ప్రారంభించ డంతో రైతులు ఆందోళన విరమించారు.

అసాంఘిక కార్యకలాపాలను అరికట్టాలి

బేల, మార్చి 17: అక్రమ రవాణాలను పూర్తిగా అడ్డుకట్ట వేయాలని ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ తెలిపారు. సోమవారం బేలలోని పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ చేశారు. . పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు. కేసులో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల ఫిర్యాదులపై పక్కాగా దర్యాప్తు జరిపి తగిన న్యాయం త్వరగా చేకూరే విధంగా కృషి చేయాలన్నారు. ఆయన వెంట ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్.జీవన్ రెడ్డి, సీఐలు .ఫణిధర్, సాయినాథ్, ఎస్సైలు దివ్యభారతి, ముజాహిద్ సిబ్బంది పాల్గొన్నారు.

జైనథ్, మార్చి 17: సాత్నల మండలంలోని సాత్నల ప్రాజెక్టును సోమవారం ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించారు. ప్రాజెక్టు నీటి మట్టం, ఆయకట్టు, విస్తీర్ణం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. నూతనంగా ఏర్పడిన సాత్నల మండల పరిధిలోని గ్రామాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీఎస్పీ జీవన్ రెడ్డి, సీఐ సాయినాథ్, పోలీస్ అధికారులు ఉన్నారు.

ఆశ కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలి

కుంటాల/ఖానాపూర్ టౌన్/లక్ష్మణచాంద, మార్చి 17 : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఆశ కార్యకర్తలు డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆశ కార్యకర్తలకు వేతనాలు పెంచుతామని, ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇచ్చిన హామీలు ఇంత వరకు నెరవేర్చలేదని వాపోయారు. సోమవారం తమకు కనీస వేతనం నెలకు రూ.18వేలు, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కుంటాల తహసీల్దార్ ఎజాజ్ ఖాన్, ఖానాపూర్ తహసీల్దార్ సుజాత, లక్ష్మణచాంద తహసీల్దార్ జానకీకి ఆశకార్యకర్తలు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. కుంటాలలో ఆశకార్యకర్తలు ఒడ్నం మమత, దేవకివిజయ, శ్రీలత, లక్ష్మణచాందలో ఆశ కార్యకర్తల సంఘం మండల నాయకులు సరిత, రమ, వివిధ గ్రామాల ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

సమ్మర్ యాక్షన్ ప్లాన్ ప్రణాళిక సిద్ధం చేయాలి

ఎదులాపురం, మార్చి 17 : డిజాస్టర్ మేనేజ్‌మెంట్ వేసవిలో హీట్‌వేవ్ 2025పై సమ్మర్ యాక్షన్ ప్లాన్ కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా అన్నారు. సోమవారం ఆదిలాబాద్ కలెక్టరేట్‌లో సంబంధిత ఆయా శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి వడగాల్పులు నష్టాల నియంత్రణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకొని జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. . ఈ నాలుగు నెలలు అప్రమత్తంగా ఉంటూ ఆశ కార్యకర్తల నుంచి జిల్లా స్థాయి అధికారి వరకు ప్రతి ఒక్కరి దగ్గర ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులు అందుబాటులో ఉండాలన్నారు. మున్సిపల్, పంచాయతీ శాఖల ద్వారా ప్రతి కూడళ్లలో చలివేంద్రాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని అన్నారు. వడగాల్పుల వల్ల వచ్చే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తూ ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, ట్రైనీ కలెక్టర్ అభిగ్యాన్, అటవీ శాఖ అధికారి ప్రశాంత్ బాజీరావ్ పాటిల్, ఆర్డీవో వినోద్‌కుమార్, విద్యాశాఖ అధికారి ప్రణీత, డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్, డీఆర్‌డీవో రవీందర్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

గుడిసెను కూల్చిన అటవీ శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలి

నిర్మల్ చైన్‌గేట్, మార్చి17 : నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలం రంగ పేట కొత్తగూడెంలో తమ గుడిసెను కూల్చి రోడ్డు మీదకు తీసుకువచ్చిన అటవీ శాఖ అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యుల సీపీఐఎంఎల్ నాయకులతో కలిసి సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట వంటావార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఖానాపూర్ మండలం రంగపేట కొత్తగూడెంలో 40 కుటుంబాలు నివాసము ఉంటున్నాయి. గోనె స్వామి, గోనె స్వామి కూతురు మల్లేశ్వరి కుటుంబం నివాసము ఉంటుంది. 2008లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా పునాది నిర్మించారు. ఇందుకు గాను రూ.12 వేలు బిల్లు మంజూరైంది. వారు నివాసము ఉంటున్న గుడి సెను ఇటీవల అటవీ శాఖ అధికారులు నోటీసులు ఇచ్చి కూల్చివేశారని తెలి పారు. తాము నిరుపేద కుటుంబానికి చెందిన వారమని తమ నివాసాన్నే అధికారులు కావాలని కూల్చివేశారని పేర్కొన్నారు. తమ సమస్య పరిష్కార మయ్యేంత వరకు కలెక్టర్ కార్యాలయం ఎదుట నివాసముంటామని బాధిత కుటుంబసభ్యులు పేర్కొన్నారు. సమస్య పరిష్కరించాలని కోరుతూ కలెక్ట ర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐఎంఎల్ నాయకులు సునారికారి రాజేశ్, జే రాజు, ప్రసాద్, లింగన్న, బాధిత కుటుంబ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ద్వారా బోధన తరగతులు ప్రారంభం

జైనథ్, మార్చి 17 : మండలంలోని పిప్పర్‌వాడ ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో 3, 4, 5వ తరగతి చదివే విద్యార్థులకు ఆర్టిఫిషల్ ఇంటిలిజెన్స్ ద్వారా బోధన తరగతులను సోమవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. అలాగే ఉన్నత పాఠశాలలో పూర్తి చేసిన అదనపు తరగతిని ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి టి.ప్రణీత, రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గంగయ్య, మండల విద్యాధికారి గంగుల శ్రీనివాస్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శశికల, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రైతుపై అడవి పంది దాడి

దిలావర్‌పూర్, మార్చి 17: నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్ మండలం కాల్వ తండా గ్రామానికి చెందిన రైతు జాదవ్ నరేశ్ వ్యవసాయ భూమిలో సాగునీరు అందించేందుకు సోమవారం ఉదయం చేనులోకి వెళ్లగా వెనుక నుంచి అడవి పంది దాడి చేసింది. దీంతో అతనికి తీవ్ర గాయాలు కాగా చుట్టుపక్కల రైతులు గమ నించి నిర్మల్ ప్రభుత్వ దవాఖానకు తర లించారు. ఈ విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు దవాఖానకు వెళ్లి అతని ఆరోగ్య పరిస్థితిని పరిశీలిం చారు. బాధిత రైతును ఆదుకుంటామని ఎఫ్ఎస్‌వో ఫారూఖ్‌అలీ తెలిపారు.

చెరువులో పడి ఒకరి మృతి

నర్సాపూర్ (జీ), మార్చి 17 : నర్సా పూర్(జీ) మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన సుంకరి శ్రీనివాస్ (45) సోమ వారం ఉదయం గ్రామ సమీపంలోని చెరువు వద్దకు బహిర్భూమికి వెళ్లాడు. ప్రమాదవశాత్తు కాలుజారి చెరువులో పడి మృతి చెందాడు. ఉదయం వెళ్లిన వ్యక్తి ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించగా చెరువులో మృత దేహం లభ్యమైంది. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఏఎస్ఐ శంకర్ తెలిపారు.

కలప పట్టివేత

బోథ్, మార్చి 17: బోథ్ అటవీ రేంజ్ పరిధిలోని నేరడిగొండ మండలంలో కుమారి గ్రామంలో అక్రమంగా నిల్వ చేసిన కలపను సోమవారం పట్టుకు న్నట్లు బోథ్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ప్రణయ్ తెలిపారు. కొంత మంది కలప నిల్వ ఉంచారనే సమాచారం మేరకు సోదాలు చేసినట్లు పేర్కొన్నారు. పట్టు కున్న కలప విలువ రూ.30 వేలు ఉంటుందని పేర్కొన్నారు. నిందితులు పరారీలో ఉన్నారు. వారిని పట్టుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. కలప పట్టుకున్న వారిలో సొనాల డీఆర్‌వో అమర్‌సింగ్, ఎ